@netifocusnews @focustv
https://epaper.netifocusnews.com
www.netifocusnews.com
TS-18-0006625

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

COMPLIMENTARY COPY

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: ఎం. తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | శనివారం, 27 జనవరి 2024 | పేజీలు - 4



## ఘనంగా గణతంత్ర వేడుకలు

### కర్తవ్యపథ్‌లో జెండా ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము



- ఆకట్టుకున్న శకటాలు..సైనిక విన్యాసాలు
- సత్తా చాటిన యుద్ధ ట్యాంకులు..ఆయుధ సంపత్తి
- ముఖ్య అతిథిగా హాజరైన ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్
- అమర జవాన్లకు నివాళి అర్పించిన ప్రధాని మోడీ

దేశ వ్యాప్తంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మువ్వన్నెల జాతీయజెండా ఆవిష్కరించారు.కర్తవ్యపథ్‌కు చేరుకున్న తర్వాత రాష్ట్రపతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి.. గౌరవ వందనాన్ని స్వీకరించారు. వేడుకలకి ముఖ్య అతిథిగా ఫ్రాన్స్ దేశాధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ హాజరయ్యారు.

- నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ

2లో



## రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పాలన



- నిరంకుశ ప్రభుత్వాలకు తావులేదు
- గత పదేళ్లలో రాజ్యాంగ విలువలకు తిలోదకాలు
- ప్రస్తుత ప్రజాపాలనలో ప్రజలకు చేరువగా ప్రభుత్వం
- పథకాల అమలు.. హామీలు నెరవేర్చే క్రమంలో నిర్ణయాలు
- టిపిపిఎస్సీ ప్రక్షాళనతో నిరుద్యోగులకు మంచి రోజులు
- గణతంత్ర వేడుకల్లో గవర్నర్ కీలక వ్యాఖ్యలు

గణతంత్ర దినోత్సవం సందర్భంగా తెలంగాణ గవర్నర్ తమిళి సై సౌందర రాజన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలను ఎత్తి చూపారు. 'పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో రాజ్యాంగ విలువలు విధ్వంసానికి గురయ్యాయన్నారు. ప్రజా ప్రభుత్వంలో వాటిని నిర్మించుకుంటున్నాం. రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పాలన సాగించినప్పడే ప్రజాస్వామ్యం ఫరిడవిల్లుతుందన్నారు.

– నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్

2లో

## టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మహేందర్‌రెడ్డి



తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా మాజీ డీజీపీ మహేందర్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు సెక్రెటరీ అనితారామచంద్రన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సభ్యులుగా పాల్వాయి రజనీకుమారి, అనితారాజేంద్రతో మహేందర్‌రెడ్డి ప్రమాణం చేయించారు.

- నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్

2





## పార్లమెంట్‌లో ప్రజాగళం వినిపించాలి

### రాష్ట్రం కోసం పనిచేసేది బీఆర్ఎస్ మాత్రమే

### ఎంపిలకు దిశానిర్దేశం చేసిన కేసీఆర్

### త్వరలోనే ప్రజల్లోకి వస్తానని వెల్లడి

2లో

నేటి ఫోకస్ న్యూస్, గజ్వేల్,జనవరి26: త్వరలోనే ప్రజల్లోకి వస్తానని భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆశలు బీఆర్ఎస్ ఎంపీలపైనే ఉందన్నారు. అధికారంలో లేకపోయినా రాష్ట్రం కోసం పని చేసేది బీఆర్ఎస్ మాత్రమేనన్నారు. పార్లమెంట్‌లో బీఆర్ఎస్ గళం బలంగా వినిపించాలని సూచించారు.

## రేవంత్ ప్రభుత్వం చక్కగా పనిచేస్తోంది

### మాజీమంత్రి, కాంగ్రెస్ నేత జానారెడ్డి కితాబు



2


## కాళేశ్వరంపై దర్యాప్తునకు సిద్ధం

### హైకోర్టులో కౌంటర్ దాఖలు చేసిన సిబిఐ

### విచారణ ఫిబ్రవరి 2కు వాయిదా వేసిన కోర్టు

నేటి ఫోకస్ న్యూస్,హైదరాబాద్,జనవరి26: కాళేశ్వరం ప్రాజెక్టు దర్యాప్తుపై సీబీఐ అధికారులు హైకోర్టులో కౌంటర్ దాఖలు చేశారు. కౌంటర్‌లో కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలోని అక్రమాలపై దర్యాప్తుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. హైకోర్టు, రాష్ట్ర ప్రభుత్వం గానీ ఆదేశిస్తే దర్యాప్తు చేస్తామని అధికారులు పేర్కొన్నారు. దర్యాప్తునకు అవసరమైన వనరులు, సౌకర్యాలు ప్రభుత్వం కల్పించాలన్నారు. అదనపు ఎస్పీ, ముగ్గురు డీఎస్పీలు, ఆరుగురు ఇన్స్‌పెక్టర్లు, 4గురు ఎస్ఐలతో పాటు సిబ్బంది కావాలన్నారు. సీబీఐ అధికారుల కౌంటర్‌ను పరిశీలించిన న్యాయస్థానం ఫిబ్రవరి 2న మరోసారి విచారణ చేస్తామని పేర్కొంటూ తదుపరి విచారణ ఆరోజుకు వాయిదా వేసింది. హైకోర్టు ఆదేశిస్తే కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి ఆరోపణలపై దర్యాప్తు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని సీబీఐ తెలిపింది. ఈ వ్యవహారంపై

మిగతా2లో



## రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పాలన



**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్,జనవరి26:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా తెలంగాణ గవర్నర్ తమిళి సై సౌందర రాజన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలను ఎత్తి చూపారు. 'పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో రాజ్యాంగ విలువలు విధ్వంసానికి గురయ్యాయన్నారు. ప్రజా ప్రభుత్వంలో వాటిని నిర్మించుకుంటున్నాం. రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పాలన సాగించినప్పుడే ప్రజాస్వామ్యం ఫరిడవిల్లుతుందన్నారు. సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ప్రతి పేదవాడికి అందుతాయి. ఏకపక్ష నిర్ణయాలు, నియంత పోకడలు ప్రజాస్వామ్యానికి మంచిది కాదని వ్యాఖ్యానించారు. కొత్తగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు లభించాలనే లక్ష్యంతో పని చేస్తోందని' తమిళి సై సౌందర రాజన్ సందేశం ఇచ్చారు. గత పదేళ్లలో తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంది. గవర్నర్ తమిళి సై సౌందర రాజన్, అప్పటి సీఎం కేసీఆర్ మధ్య పడలేదు. ఈ విషయాన్ని తన ప్రసంగంలో ప్రధానంగా ప్రస్తావించారు. పబ్లిక్ గార్డెన్‌లో జరిగిన వేడుకల్లో ఆమె జెండా ఆవిష్కరించి గౌరవవందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా పాలకులు వ్యవహరించిన సమయంలో ప్రజల తీర్పుల ద్వారా అధికారాన్ని నియంత్రించే శక్తి రాజ్యాంగం ఇచ్చింది. రాజ్యాంగ స్ఫూర్తితో, రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. తెలంగాణ రాష్ట్రంలో పాలన రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా జరినప్పుడు, ఆ పాలనకు చరమగీతం పాడే అవకాశం ప్రజలకు రాజ్యాంగం ఇచ్చిన హక్కు. గత 10 ఏళ్లలో పాలకులు రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా, నియంతృత్వ ధోరణితో వ్యవహరించారు. అది సహించని తెలంగాణ సమాజం ఇటీవల జరిగిన ఎన్నికల్లో తమ తీర్పు ద్వారా బుద్ధి చెప్పింది. ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంది. అహంకారం, నియంతృత్వం చెల్లదని ఈ తీర్పుతో స్పష్టమైంది. ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా కార్యాచరణ ప్రారంభమైంది. గత పాలకుల నిర్లక్ష్యంతో ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నంగా మారింది. వ్యవస్థలు గాడి తప్పియి. అన్నింటినీ సరిదిద్దుకుంటూ ముందుకు వెళుతున్నాం. ప్రజా ప్రభుత్వ తొలి ప్రాధాన్యత ప్రజా సంక్షేమమే. ప్రజల ఉద్యమ ఆకాంక్షలే ప్రభుత్వ ప్రాధాన్యం. ప్రతి అర్హుడికి సంక్షేమ ఫలాలు అందించడం ప్రభుత్వ బాధ్యతని గవర్నర్ అన్నారు. గత పదేళ్ల పాలకుల వైఫల్యంతో యువతకు ఉపాధి, ఉద్యోగాల విషయంలో నిర్లక్ష్యం జరిగింది. యువత విషయంలో గత ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించింది. టీఎస్పీఎస్సీ ప్రక్షాళన పక్రియ జరుగుతోంది. పక్రియ పూర్తి కాగానే ప్రభుత్వ ఉద్యోగ ఖాళీల భర్తీ పక్రియ ప్రారంభం అవుతుంది. ఈ విషయంలో యువత ఎలాంటి అనుమానాలు, అపోహలకు గురికావద్దు. రైతుల విషయంలో తమ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంది. వరంగల్ డిక్లరేషన్ అమలుకు కార్యచరణతోపాటు, 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. రైతు భరోసా పథకాన్ని సంపూర్ణంగా అమలు చేయడానికి కసరత్తు జరుగుతోంది. ఇప్పటికే చిన్న సన్నకారు రైతుల ఖాతాలలో రైతు భరోసా నిధులు జమ చేయడం జరిగింది. రూ.2 లక్షల రుణమాఫీకి సంబంధించి బ్యాంకులతో సంప్రదింపులు జరుగుతున్నామని అన్నారు. గత ప్రభుత్వం ఏనాడు సామాన్య లకు అందుబాటులో లేదు. కష్టమొస్తే ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి మొన్నటి వరకు ఉండేది. పేదల కన్నీళ్లు తుడిచే నాధుడు లేని పాలన గతంలో చూశాం. ఇప్పుడు రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలనలో ఉంది. ప్రజా సమస్యలు ఆలకించేందుకు మంత్రులు అందుబాటులో ఉన్నారు. సచివాలయంలోకి సామాన్యుడు వచ్చి ముఖ్యమంత్రిని, మంత్రులను కలిసి సమస్యలు చెప్పుకునే స్వేచ్ఛ వచ్చింది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత తొలిసారి రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణమైన పాలన మొదలైంది. ప్రజల హక్కులను, స్వేచ్ఛను గౌరవించే పాలన తెలంగాణ రాష్ట్రంలో ఉందని చెప్పేందుకు గర్విస్తున్నాను. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజా పాలన అడుగులు వేస్తోంది అని' తన గవర్నర్ తమిళి సై సౌందర రాజన్ ప్రసంగించారు. బిన్న జాతులు, మతాలు, కులాల సమాహారంగా ఉన్న దేశంలో అందరినీ ఐక్యం చేసి, భారతజాతిగా నిలబెట్టిన ఘనత మన రాజ్యాంగానికి దక్కుతుంది. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి ఒక లిఖిత రాజ్యాంగం రాసుకుని 74 ఏళ్లు దిగ్విజయంగా ఆ రాజ్యాంగ మార్గదర్శకత్వంలో దేశం ముందుకు సాగడం నిజంగా ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయం అన్నారు. ఏ ప్రభుత్వమైనా రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పాలన సాగించినప్పుడే ప్రజాస్వామ్య, సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ప్రతి పేదవాడికి అందుతాయి. ఏకపక్ష నిర్ణయాలు, నియంత పోకడలు ఎప్పుడూ ప్రజాస్వామ్యానికి శోభనివ్వవు. కొత్తగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ఈ స్పృహతో పని మొదలు పెట్టింది. సమాజంలోని అన్నీ వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు దక్కాలన్న లక్ష్యంతో పని చేస్తోందని అన్నారు. ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన క్షణం నుంచి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే కార్యాచరణ మొదలైంది. ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలు ఇప్పటికే అమలులోకి వచ్చిన విషయం మీకు తెలుసు. దీనిలో భాగంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో ఇప్పటి వరకు 11 కోట్ల పైబడి మహిళా సోదరీ మణులు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ఉపయోగించుకోవడం ఎంతో సంతోషకరం. మిగిలిన గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేసి ప్రజల ముఖాల్లో ఆనందం చూడాలన్నది ప్రభుత్వ లక్ష్యం. గత పాలకుల నిర్వాకంతో ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నంగా మారినా, వ్యవస్థలు గాడి తప్పినా అన్నింటినీ సంస్కరించకుంటూ, సరిదిద్దుకుంటూ ముందుకు వెళుతున్నాం. తెలంగాణ అభివృద్ధిలో ప్రపంచంతో పోటీ పడేలా, సంక్షేమంలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించేలా రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పట్టుదలతో ముందుకు సాగుతోందన్నారు. ప్రజా ప్రభుత్వ తొలి ప్రాధాన్యత ప్రజా సంక్షేమమే. ప్రజల ఉద్యమ ఆకాంక్షలే ఈ ప్రభుత్వ ప్రాధాన్యాలు. ప్రతి అర్హుడికి సంక్షేమ ఫలాలు అందించడం ప్రభుత్వ బాధ్యత. అందుకే డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు ప్రజల నుండి పథకాల కోసం దరఖాస్తులు స్వీకరించాం.ఈ కార్యక్రమంలో 1,25,84,383 దరఖాస్తులు ప్రభుత్వానికి అందాయి. వీటిలో ఐదు గ్యారెంటీలకు సంబంధించి 1,05,91,636 దరఖాస్తులు కాగా, ఇతర అభ్యర్థనలకు సంబంధించి 19,92,747 దరఖాస్తులు అందాయి. ఈ దరఖాస్తులను ప్రస్తుతం శాఖల వారిగా క్రోడీకరించి, కంప్యూటరీకరించి వాటి పరిష్కారానికి కార్యచరణ ప్రణాళిక రూపొందుతోందన్నారు. పెట్టుబడుల సాధన కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని బృందం దావోస్ లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సుకు హాజరు కావడం, గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.40,232 కోట్ల మేర పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదుర్చుకోవడం తెలంగాణ పురోగమనానికి సంకేతం. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని, వారి బృందాన్ని అభినందిస్తున్నాను. ఈ ప్రయత్నం రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధికి... తద్వారా ఉపాధి అవకాశాల కల్పనకు ఉపకరిస్తుందని విశ్వసిస్తున్నాను. మహాత్మ జ్యోతి రావు పూలే ప్రజా భవన్ లో ప్రతి మంగళ, శుక్రవారాలు ప్రజావాణి పేరుతో ప్రజా సమస్యలు వినేందుకు మంత్రులు అందుబాటులో ఉంటున్నారు. సచివాలయంలో సామాన్యుడు సైతం వచ్చి ముఖ్యమంత్రిని, మంత్రులను కలిసి సమస్యలు చెప్పుకునే స్వేచ్ఛ వచ్చింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో పేద, బడుగు, బలహీన వర్గాలు, గిజనులు, మైనారిటీ వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రజా పాలన అడుగులు వేస్తోంది. ఇదే స్ఫూర్తితో ఇక ముందు కూడా పాలన సాగాలని, అభివృద్ధిలో తెలంగాణ అత్యున్నత శిఖరాలకు చేరాలని... సంక్షేమంతో ప్రజల జీవన ప్రమాణాలు పెరగాలని మనసారా కోరుకుంటున్నాను. అంటూ అంబేద్కర్ చెప్పిన కొటేషన్‌తో తన ప్రసంగాన్ని గవర్నర్ ముగించారు. పరేడ్ గ్రౌండ్స్‌లో కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు.

## టీఎస్పీఎస్సీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మహేందర్‌రెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్,జనవరి26:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా మాజీ డీజీపీ మహేందర్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు సెక్రెటరీ అనితారామచంద్రన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సభ్యులుగా పాల్వాయి రజనీకుమారి, అనితారాజేంద్రతో మహేందర్‌రెడ్డి ప్రమాణం చేయించారు. రెండురోజుల కిందట టీఎస్పీఎస్సీ చైర్మన్‌గా నియమిస్తూ గవర్నర్ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. కొత్తగా చైర్మన్ నియమితులైన మహేందర్‌రెడ్డి ఆ పదవిలో 11 నెలల పాటు కొనసాగనున్నారు. టీఎస్పీఎస్పీ నిబంధనల ప్రకారం చైర్మన్‌గా.. కమిషన్ సభ్యులుగా నియమితులైన వారు 62 ఏండ్లు వచ్చేవరకు మాత్రమే పదవిలో కొనసాగేందుకు అవకాశం ఉంది. అలాగే ఆరేళ్ల పాటు మాత్రమే ఆ పదవిలో కొనసాగాల్సి ఉంటుంది. 1962లో డిసెంబర్3న జన్మించిన మహేందర్‌రెడ్డికి ప్రస్తుతం ఆయనకు 61 సంవత్సరాలు. ఇంకో 11 నెలలు ఆయనకు 62 సంవత్సరాలకు చేరుతుంది. ఈ నేపథ్యంలోనే ఆయన 11 నెలల పాటు పదవిలో కొనసాగనున్నారు.

# ఘనంగా గణతంత్ర వేడుకలు

**నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ, జనవరి26:** దేశ వ్యాప్తంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మువ్వన్నెల జాతీయజెండా ఆవిష్కరించారు.కర్తవ్యపథ్‌కు చేరుకున్న తర్వాత రాష్ట్రపతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి.. గౌరవ వందనాన్ని స్వీకరించారు. వేడుకలకి ముఖ్య అతిథిగా ఫ్రాన్స్ దేశాధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ హాజరయ్యారు. ముర్ముతో కలిసి మాక్రాన్ సంప్రదాయ గుర్రపు బగ్గీలో వేదిక వద్దకు వచ్చారు. దాదాపు 38 ఏళ్ల తరువాత గణతంత్ర వేడుకల్లో బగ్గీని వినియోగించారు. ఈ కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ దంపతులు, ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, నిర్మల సీతారామన్ తదితరులు హాజరయ్యారు. గణతంత్ర వేడుకల్లో భాగంగా ఉదయాన్నే జాతీయ వార్ మెమోరియల్‌ను ప్రధాని సందర్శించి, నివాళులర్పించారు. తరువాత సైనికుల కవాతు, శకటాల ప్రదర్శన, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. సుమారు 13,000 మంది అతిథులు ఈ వేడుకల్లో భాగస్వామ్యమయ్యారు. మొదటిసారి సుమారు 100 మంది మహిళా కళాకారులు భారతీయ సంగీత వాద్య పరికరాలైన శంఖం, నాదస్వరం, నగారాలను వినిపించారు. సంప్రదాయ బ్యాండ్‌కు బదులుగా శంఖం, నాదస్వరం, నగారాతో ప్రదర్శన ఇచ్చారు. మొత్తం మహిళలతో కూడిన ట్రై సర్వీస్ బృందం కర్తవ్య మార్గ్‌లో కవాతు చేయడం ఇదే మొదటిసారి. నారీ శక్తి పేరుతో మహిళా పైలెట్లు, సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ (సిఎపిఎఫ్) మహిళా సిబ్బంది ప్రదర్శనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. అనంతరం శకటాలను ప్రదర్శించారు. కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ముర్ము, మాక్రాన్‌కు ప్రధాని మోదీ స్వాగతం పలికారు. కర్తవ్యపథ్‌లో భారతీయ కళాబృందాలు పరేడ్‌ను ప్రారంభించగా.. 25 శకటాల ప్రదర్శన నిర్వహించాయి. అత్యాధునిక మిలటరీ టెక్నాలజీని భారత్ ప్రదర్శించింది. పరేడ్‌లో ఫ్రాన్స్ సైనిక బలగాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. 20 భీష్మ యుద్ధట్యాంకులు, అధునాతన నాగ్ మిస్సైల్ సిస్టమ్, పినాక మల్టీ బ్యారెల్ సిస్టమ్ కలర్‌ఫుల్‌గా నిలిచింది. అడ్వాన్స్‌డ్ రేడియో ఫ్రీక్వెన్సీ సిస్టమ్ ప్రదర్శించగా..భారత సైనికశక్తిని మాక్రాన్‌కు ప్రధాని మోదీ వివరించారు. దేశ రాజధాని ఢిల్లీలోని కర్తవ్యపథ్ లో గణతంత్ర వేడుకల పరేడ్‌లో ఆంధ్రప్రదేశ్ శకటం అందరినీ దృష్టిని ఆకర్షించింది.. విద్యారంగంలో చేపట్టిన సంస్కరణలకు అద్దం పట్టేలా ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ ఈ శకటాన్ని సిద్ధం చేసింది..శకటంపై ప్రధానంగా తరగతి గదుల్లో డిజిటల్ క్లాస్‌బోర్డులు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లను విద్యార్థులు వినియోగించే తీరును బొమ్మలుగా రూపొందించారు..ఇక్కడ చదివిన పిల్లలు డాక్టర్లు,




లాయర్లు, ఇంజినీర్లుగా మారినట్లు చూపించారు..ఈ ఇతివృత్తంపై 55 సెకెన్ల థీమ్‌సాంగ్‌ను రూపొందించగా..శకటం అతిథుల ముందు సాగేటప్పుడు ఈ పాట ప్లే అయ్యింది. ఇకపోతే భారత పార్లమెంట్ ఆవరణలో 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయ్. స్పీకర్ ఓం బిర్లా... జాతీయ జెండాను ఆవిష్కరించి... పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం, అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులకు ప్రశంసా పత్రాలు అందించారు. రతిపబ్లిక్ డే సందర్భంగా పంజాబ్‌లోని వాఘా సరిహద్దుల్లో దేశం మీసం మెలేసింది. తమ శక్తిని చూడండంటూ భారత సైనికులు రోషం, పౌరుషం చూపించారు. పందెం పుంజుల్లా కవాతు చేశారు. ఃఉాఈ సైనికులు చేసిన విన్యాసాలు శివ తాండవాన్ని తలపించాయ్. భారత సైనికుల శక్తిని కళ్లకు కట్టాయి. ప్రతిరోజు వాఘాలో బీటింగ్ రిట్రీట్ కార్యక్రమం జరుగుతుంది. కానీ గణతంత్ర దినోత్సవం రోజు జరిగే వేడుకలు మాత్రం చాలాచాలా స్పెషల్. ఇక్కడ జరిగే బీటింగ్ రిట్రీట్ కార్యక్రమం చూడడానికి నిజంగా రెండు కళ్లు సరిపోవు. రెండు దేశాల సైనికులు ఎదురుపడి పరస్పరం సెల్యూట్ చేసుకోవడం చూస్తుంటే రోమాలు నిక్కబొడుచుకుంటాయి. దేశం మొత్తం గణతంత్ర దినోత్సవ శోభతో కళకళలాడుతోంది. రాజధాని ఢిల్లీతోపాటు ప్రధాన నగరాలన్నీ విద్యుత్ కాంతుల్లో వెలిగిపోతున్నాయ్.

# పార్లమెంటులో ప్రజాగళం వినిపించాలి

**నేటి ఫోకస్ న్యూస్, గజ్వెల్,జనవరి26:** త్వరలోనే ప్రజల్లోకి వస్తానని భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆశలు బీఆర్ఎస్ ఎంపీలపైనే ఉందన్నారు. అధికారంలో లేకపోయినా రాష్ట్రం కోసం పని చేసేది బీఆర్ఎస్ మాత్రమేనన్నారు. పార్లమెంట్‌లో బీఆర్ఎస్ గళం బలంగా వినిపించాలని సూచించారు. కేసీఆర్ అధ్యక్షతన ఎర్రవెల్లి లోని వ్యవసాయక్షేత్రంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఈ నెల 31 నుంచి పార్లమెంట్ సమావేశాలు జరుగనున్న విషయం తెలిసిందే. ఫిబ్రవరి ఒకటిన కేంద్రం పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నది. ఈ సందర్భంగా కేసీఆర్ బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించారు. భేటీకి రాజ్యసభ, లోక్‌సభ ఎంపీలతో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు హాజరయ్యారు. సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఎంపీలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర హక్కులు, ప్రయోజనాల కోసం పోరాడాలన్నారు. విభజనచట్టం ప్రకారం రాష్ట్రానికి రావాల్సిన వాటిపై ప్రశ్నించాల న్నారు. కృష్ణాబోర్డుకు ప్రాజెక్టులు అప్పగిస్తే తెలంగాణకు నష్టం జరుగుతుందన్నారు. ఆపరేషన్ మ్యానువల్, ప్రోట్రోకాల్ లేకుండా ప్రాజెక్టులు ఎలా తీసుకుంటారన్నారు. బీఆర్ఎస్ క్షేత్రస్థాయిలో బలంగా ఉందని, ఎవరితోనూ సంబంధం లేకుండా గట్టిగా పోరాడుదాం అని పిలుపునిచ్చారు. త్వరలోనే తాను సైతం ప్రజల్లోకి వస్తానని చెప్పారు. సమావేశం అనంతరం రాజ్యసభలో బీఆర్ఎస్ నేత కే కేశవరావు మాట్లాడుతూ.. విభజనచట్టంలోని హామీలపై పార్లమెంట్‌లో మాట్లాడుతా మన్నారు. కృష్ణాబోర్డు ప్రాజెక్టుల అప్పగింత అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తుతామన్నారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావిస్తామన్నారు. తెలంగాణ గళం, బలం, దళం బీఆర్ఎస్సేనని ఎంపీ రంజిత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రం కోసం ఏం చేయాలో కేసీఆర్ దిశానిర్దేశం చేశారన్నారు.

## ఇది పొత్తు ధర్మం కాదు..

**● చంద్రబాబుకు పవన్‌కల్యాణ్ పరోక్ష హెచ్చరిక**



**నేటి ఫోకస్ న్యూస్, అమరావతి:** ఏపీలో ఎన్నికల సందర్భంగా ఉన్న పొత్తులను కాదని ఏకపక్షంగా రెండు అసెంబ్లీ నియోజకవర్గాలకు చంద్రబాబు అభ్యర్థుల పేర్లను ప్రకటించడం పట్ల జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది పొత్తు ధర్మం కాదంటూ పరోక్ష హెచ్చరిక జారీ చేశారు. టీడీపీ రెండు సీట్లు ప్రకటించినందుకు నేనూ రెండు సీట్లు ప్రకటిస్తున్నానని వెల్లడించారు. గణతంత్ర్య వేడుకల సందర్భంగా మంగళగిరి జనసేన కేంద్ర కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. రాజోలు, రాజానగరం సీట్లలో జనసేన పోటీ చేస్తుందని ప్రకటించారు. పొత్తు దెబ్బతినేలా కొందరు మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. పొత్తుల్లో ఒక మాట అటూ ఇటూ ఉంటుందని అన్నారు. మండపేట సీటును టీడీపీ ప్రకటించడంపై జనసేన నేతలు అసంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. ఇది పొత్తు ధర్మం కాదనేది నా అభిప్రాయమని పవన్ కల్యాణ్ వెల్లడించారు. రాబోయే ఎన్నికల్లో ఎన్ని స్థానాలు తీసుకోవాలో జనసేనకు అవగాహన ఉందని అన్నారు. ఒంటరిగా వెళ్తే కొన్ని సీట్లు గెలుస్తాం. కాని ప్రభుత్వంలోకి వెళ్లలేమని తెలిపారు. రెండు పార్టీలు కలిసి ఎన్నికలకు వెళ్తున్నామని, టీడీపీతో కలిస్తే బలవంతులమవుతామని వివరించారు. స్థానిక ఎన్నికల్లో మూడో వంతు సీట్లు సాధిస్తామని ధీమాను వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఉమ్మడి మేనిఫెస్టో ఉంటుందని స్పష్టం చేశారు.

## మెట్రో రెండో దశకు సీఎం ఆమోదం

**● 70కిలోమీటర్లకు ప్రతిపాదనలు సిద్ధం : మెట్రో ఎండీ**



**నేటి ఫోకస్ న్యూస్,హైదరాబాద్,జనవరి26:** మెట్రో రైలు రెండో దశ విస్తరణ ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపినట్లు మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి శంషాబాద్ విమానాశ్రయాన్ని అనుసంధానం చేస్తూ 70 కిలోమీటర్ల మేర రెండో దశలో విస్తరణకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. దీనికి సంబంధించిన ట్రాఫిక్ సర్వేలు, డీపీఆర్‌ల తయారీ శరవేగంగా జరుగుతున్నట్లు చెప్పారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా మెట్రో రైలు భవన్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం హైదరాబాద్ మెట్రో రైలు ప్రగతిని సంస్థ ఎండీ వివరించారు. ఫేజ్-2లో చేపట్టబోయే మెట్రో సేవలు రాజధానిలోని అన్ని వర్గాలకు అందుతాయని వెల్లడించారు. సంస్థ ఇంజినీర్లు, ఉద్యోగులు తమను తాము పునరంకితం చేసుకోవాలని, వినూత్న మార్గంలో కొత్త శక్తితో పనిచేయాలని ఎన్వీఎస్ రెడ్డి కోరారు.

## బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటే

**● గవర్నర్ తీరుపై మండిపడ్డ హరీష్ రావు**



**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్,జనవరి26:** అధికార కాంగ్రెస్ పార్టీ, బీజేపీలపై మాజీ మంత్రి హరీష్‌రావు మరోసారి ఫైర్ అయ్యారు. ఎక్స్ వేదికగా ఇరు పార్టీలపై విరుచుకుపడ్డారు. గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకం వ్యవహారంపై స్పందిస్తూ.. కాంగ్రెస్, బీజేపీల రహస్యమైత్రి మరోసారి బయటపడిందన్నారు. గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంలో రెండు పార్టీల మధ్య ఉన్న అవగాహన బట్టబయలు అయిందన్నారు. బీజేపీ ఎజెండాకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీకి మేలు చేసే విధంగా గవర్నర్ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాజకీయ పార్టీల్లో కొనసాగుతున్నారనే కారణంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం సిఫారసు చేసిన అభ్యర్థులను ఎమ్మెల్సీలుగా నియమించడానికి ఈ గవర్నర్ నిరాకరించా రన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏకంగా ఓ రాజకీయ పార్టీ అధ్యక్షుడినే సిఫారసు చేస్తే గవర్నర్ ఆమోదించారన్నారు. ఇది ద్వంద్వ నీతి కాదా కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా గవర్నర్ వ్యవహరించడం కాదా ? గతంలో కూడా క్రీడా, సాంస్కృతిక , విద్యా సామాజిక , సేవ రంగాల్లో కృషి చేసిన వారిని బీఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్సీలుగా సిఫారసు చేసింది. అప్పుడు కూడా గవర్నర్ రాజకీయ కారణాలతో వాటిని ఆమోదించలేదు. మరి ఇప్పుడు ఎందుకు ఆమోదించారని అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ , బీజేపీ రెండు పార్టీలు ఒక్కటై బీఆర్ఎస్ పార్టీని అణగదొక్కాలని చూస్తున్నాయన్నారు. ఈ కుట్రలో గవర్నర్ స్వయంగా భాగస్వామి కావడం అత్యంత దురదృష్టకరమన్నారు. న్యాయ సూత్రాలు, రాజ్యాంగ సాంప్రదాయాలు అన్ని పార్టీలకు ఒకే రకంగా ఉండాలని.. కానీ బీఆర్ఎస్‌కు, కాంగ్రెస్‌కు తేడా చూపిస్తున్నారని హరీష్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

## కాలేశ్వరంపై దర్యాప్తునకు సిద్ధం

(మొదటిపేజీ తరువాయి..)

రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు తమకు ఎలాంటి సమాచారం లేదని, ఉత్తర ప్రత్యుత్తరాలు జరగలేదని హైకోర్టుకు తెలియజేసింది. కాళేశ్వరంలో అవినీతిపై దర్యాప్తు చేయాలని ఫిర్యాదు చేసినా సీబీఐ నుంచి స్పందన లేదని పేర్కొంటూ న్యాయవాది రామ్మోహన్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై సీబీఐ హైదరాబాద్ విభాగం హెడ్, ఐపీఎస్ అధికారి డీ కళ్యాణ్ చక్రవర్తి తన కౌంటర్ దాఖలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు నిధులు రుణాలుగా ఇచ్చిన బ్యాంకుల కన్సార్షియం నుంచి సైతం ఎలాంటి ఫిర్యాదు అందలేదని హైకోర్టుకు తెలిపారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందన్న ఆరోపణలపై నేరుగా జోక్యం చేసుకుని దర్యాప్తు చేసే అంశంపై సీబీఐకి పరిమితులు ఉన్నాయని, దాన్ని దృష్టిలో పెట్టుకుని ఫిర్యాదులపై స్పందించలేదని పేర్కొన్నారు. పిటిషనర్ అందజేసిన ఫిర్యాదుపై పరిశీలన జరుపుతున్నామని, ఈ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, రాష్ట్ర ప్రభుత్వ పాత్ర ఏంటని తేలాల్సి ఉందన్నారు. కేవలం రాష్ట్ర ఉద్యోగులే ఉంటే నేరుగా జోక్యం చేసుకోవడానికి తమకు అవకాశం ఉండదని తెలిపారు.

## రేవంత్ ప్రభుత్వం చక్కగా పనిచేస్తోంది

**● మాజీమంత్రి, కాంగ్రెస్ నేత జానారెడ్డి కితాబు**

**నేటి ఫోకస్ న్యూస్,హైదరాబాద్,జనవరి26:** రేవంత్ రెడ్డి సర్కార్ నెలరోజుల పాలను విజయవంతంగా పూర్తి చేసుకుని ముందుకు సాగుతోంది. ఈనెలరోజుల్లో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలలో ఒకటైన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని అమలులోకి తీసుకువచ్చింది. అలాగే మిగిలిన ఐదు గ్యారెంటీలను వీలైనంత త్వరగా ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇదిలా ఉండగా... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెల రోజుల పాలనపై కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి ప్రశంసల జల్లు కురిపించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. నెలరోజుల పాలన చూస్తుంటే.. సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం.. ప్రజా పాలన ఒరవడితో ముందుకు వెళుతోందన్నారు. ఈ ప్రభుత్వం ప్రజల మధ్యన ఉందన్న భావన కల్పిస్తుందన్నారు. ఇదే ఒరవడిని కొనసాగించాలని.. మేధావులు, ప్రజాసంఘాల, పార్టీల సలహాలు.. సూచనలు తీసుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు. రేవంత్ ప్రభుత్వం.. గత పరిస్థితులను వివరిస్తూ, సమస్యలు అధిగమించే ప్రయత్నం చేస్తుందన్నారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకునేందుకు రాత్రింబవళ్ళు ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్నారు. ఈ ప్రజాపాలనలో నా వంతు పాత్ర నిర్వహిస్తాను. గతంలో నేను నాయకత్వం వహించినప్పటికీ.. ఇప్పుడు పార్టీ కార్యకర్తగా పనిచేస్తాను. నా పనితీరు ప్రతీకార్యకర్తకు ఆదర్శంగా ఉండేలా పనిచేస్తా. నా అనుభాన్ని, సలహాలను ప్రభుత్వానికి, ప్రజలకు ఇవ్వడానికి నేను ఎప్పుడూ సిద్ధమే. బీఆర్ఎస్ ప్రభుత్వంపై నేను పదేళ్ల కింద చెప్పినవే ఇప్పుడు నిజమయ్యాయి. అప్పులు, హామీలు, సంస్కారం, ప్రజాస్వామ్యం, పతకాలపై గత ప్రభుత్వాన్ని.. నేను అనాడే హెచ్చరించాను. అప్పులు, విద్యుత్ కొనుగోళ్ళు భవిష్యత్‌కు ప్రమాదమని నేను చెప్పింది నేడు నిజమైందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రిపబ్లిక్ డే వేడుకలు జరుపుకుంటున్నందుకు సంతోషంగా ఉందన్నాను. కాంగ్రెస్‌ను గెలిపించి.. ప్రజలు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ రుణం తీసుకున్నారన్నారు. కాంగ్రెస్‌ను గెలిపించడానికి ప్రతి కార్యకర్త చేసిన కృషి అద్వితీయమని కొనియాడారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలిచేలా.. ఇదే స్ఫూర్తితో పనిచేయాలన్నారు. అత్యధిక స్థానాలు గెలిచి సోనియా గాంధీకి కానుకగా ఇద్దామన్నారు. ప్రజలందరికీ జానారెడ్డి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నేటి ఫోకస్ న్యూస్ మిర్యాలగూడ జనవరి 26 :** మిర్యాలగూడ పట్టణంలోని గౌట్ జూనియర్ కాలేజి గ్రౌండ్ నందు వేలాది మంది విద్యార్థుల మధ్య నిర్వహించిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన అనంతరం మిర్యాలగూడ శాసనసభ్యులు మాట్లాడుతూ. మేము మీ అందరిచేత మిర్యాలగూడ శాసనసభ్యుడిగా ఎన్నుకున్న తరవాత వచ్చిన మొదటి రిపబ్లిక్ డే ని ఇలా పిల్లలందరితో కలిసి జరుపుకోవడం నిజంగా నాకు చాలా సంతషంగా ఉంది. నాకు ఈ రాజకీయాలు పెద్దగా తెలియదు. నాకు తెలిసింది ప్రజలకు సేవ చేయడం, వారి ముఖాల్లో ఆనందం చూసి నేను ఆనంద పడటం అంతే తెలుసు. నేను ఒక్కటే బాగా నమ్ముతాను నేను మిర్యాలగూడ నియోజకవర్గంలో మెరుగైన విద్య, వైద్యన్ని ప్రతీ పేద, మారుమూల గ్రామాలకు చేరేలా చేయగలిగితే చాలు ఎమ్మెల్యే గా నేను విజయం సాధించినట్టే అని భావిస్తాను. అదే లక్ష్యంతో నేను గెలిచిన వెంటనే ఈ నోట్ బుక్స్ ఆలోచన చేశాను. విద్యా దానం కంటే గొప్పది ఎది లేదు. ఒక వెనుక బడిన జాతుల్లో, వెనుక బడిన కులాల్లో, ఈ వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చి నిన్ను ఒక ఉన్నత స్థానానికి తీసుకెళ్లగలిగేది ఒక్క విద్య మాత్రమే. విద్య ఉంటే దేన్నీ అయిన జయించ వచ్చు అలాంటి విద్యని ప్రతిఒక్క పిల్లవాడికి చేరే విధంగా మనమంతా కలిసి కృషి చేయాలి. ముఖ్యంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు బలంగా ఒక సంకల్పంతో కృషి చేస్తే ఎంతోమంది మారుమూల గ్రామాలలో విద్యార్థులకు ఉచితంగా మెరుగైన విద్యని అందించగలుగుతాము. మనం అందరం కలసి కట్టుగా పనిచేద్దాం విద్య లో మన మిర్యాలగూడ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఉత్తమ నియోజకవర్గంగా తీర్చిదిద్దుదాం అని అన్నారు. దానికోసం వారంలో ఒకరోజు ఒక ప్రభుత్వ పాఠశాల సందర్శిస్తామని అన్నారు. అలాగే నేను నా మిర్యాలగూడ పోస్టర్ ని విడుదల చేసారు. మా బి.యల్.అర్ బ్రదర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆగస్ట్ 15 వ తేదీన చేయబోయే కార్యక్రమాల వివరాలు తెలియజేస్తామని అన్నారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారి సహకారంతో 10వ తరగతి విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్ కూడా ఏర్పాటు చేయబోతున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకుల మరియు బి.యల్.అర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## బీ.ఆర్.ఎస్. పార్టీ కార్యాలయంలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవం



**నేటి ఫోకస్ న్యూస్ మిర్యాలగూడ జనవరి 26 :** మిర్యాలగూడ పట్టణంలోని వైదేహి టౌన్‌షిప్‌లోని బీ.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ గారి అధ్వర్యంలో జరిగిన పతాకవిష్కరణలో పాల్గొన్నారు, కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కో ఆప్షన్ సభ్యులు మోసిన్ అలీ, డీ.సీ.సీ.బీ డైరెక్టర్ బంటు శ్రీనివాస్, మార్కెట్ ఛైర్మన్ బైరం బుచ్చయ్య, సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి, ఖాజామొహినుద్దిన్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, బీ.ఆర్.ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు బాసాని గిరి, పట్టణ మహిళా అధ్యక్షురాలు పెండ్యాల పద్మ, నామిరెడ్డి యాదగిరి రెడ్డి, కౌన్సిలర్ ఇలియాస్, మలగం రమేష్, బి.ఆర్.ఎస్ నాయకులు పునాటి లక్ష్మీనారాయణ, పశ్య శ్రీనివాస్ రెడ్డి, మన్నెం శ్రీనివాస్ రెడ్డి, కర్నే గోవింద్ రెడ్డి, బల్లెం అయోధ్య, తలకోల శ్రీధర్ రెడ్డి, మన్నెం లింగారెడ్డి, భీమ్లు నాయక్, గొంగిడి సైదిరెడ్డి, వజ్రం, మాజీ కౌన్సిలర్ మాజీద్, జానీ, మార్కెట్ డైరెక్టర్ కట్టా మల్లేష్ గౌడ్, చలికంటి యాదగిరి, శ్రీరాములు గౌడ్, బారెడ్డి అశోక్ రెడ్డి, ముజ్జ రామకృష్ణ, కరీం, ఎం.డి షోయబ్, ఫహిముద్దీన్, హబీబ్, మిర్యాలగూడ మండల రైతు బంధుసమితి అధ్యక్షులు గడగోజు ఏడుకొండలు, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, బాబయ్య, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, ఖాజా, ఖలీల్, మారం శ్రీనివాస్, లాల్, ఎలుగుబెల్లి నాగరాజు, కొండల్, వాజీద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా కమిటీ చైర్మన్ దండ లింగయ్యకు ఘన వీడ్కోలు



**తిరుమలాయపాలెం,ఫోకస్ న్యూస్, జనవరి 26:** తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ దండ లింగయ్యకు ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు విద్యార్థులు,కాకరవాయి సర్పంచ్ మౌనిక శ్రీనివాస్, ఉప సర్పంచ్ అన్నం లింగారెడ్డి పుష్ప గుచ్చాలతో ఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు చైర్మన్ కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యా కమిటీ చైర్మన్ దండ లింగయ్య మాట్లాడుతూ..పాఠశాల అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా పనిచేశానని, పాఠశాలకు రాని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులకు విద్య చాలా ముఖ్యమైనదని విద్యార్థులను ఒప్పించడంలో నా వంతు పాత్ర పోషించానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దేశంజు పూర్ణాచారి, గుండాల చిన్న మల్లయ్య, గుంటి సురేష్,దాసరి సత్యనారాయణ,కూరాకుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మారెమ్మ కుంటలో ఘనంగా గణతంత్ర వేడుకలు.



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** దళిత అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు పిసిసి మాజీ సభ్యులు బండారు శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దళిత అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో మారెమ్మ కుంటలో జాతీయ జెండా ఆవిష్కరించే అవకాశాన్ని తనకు కల్పించినందుకు దళిత అభివృద్ధి సంఘానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. దళిత వాడలో చాలామంది తనకు సుపరిచితులని వారితో తనకు ఎనలేని అవినాభావ సంబంధాలు ఉన్నాయన్నారు. జెండావిష్కరణకు నన్ను భాగస్వామిని చేయడంతో ఈ కాలనీ పట్ల తనకు మరింత బాధ్యత పెరిగిందని ఎవరికి ఎలాంటి కష్టమొచ్చినా స్థానిక శాసనసభ్యులు మేఘారెడ్డిని సంప్రదించి వారి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కాలనీవాసుల ప్రేమాభిమానాలు మరువలేనివని గత పాలకుల నిర్లక్ష్యం వివక్షత వల్ల ఇక్కడి ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దళిత అభివృద్ధి సంఘం అధ్యక్షులు డి. రవి ప్రసాద్ ప్రధాన కార్యదర్శి చిరంజీవి బి. ఆంజనేయులు భీమ్ ఆర్మీ నాయకులు గంధం శివకుమార్ కే. గౌతం కాలనీ పెద్దలు డి. యాకోబ్ గంధం బుచ్చన్న మాజీ కౌన్సిలర్ కొండయ్య డి. కురుమయ్య దండోరా సీనియర్ నాయకులు గంధం గట్టయ్య గొర్ల బాలరాం కేశవులు వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఫోకస్ న్యూస్ సంగారెడ్డి జిల్లా మండలం రాయికోడ్ గ్రామం నాగనపల్లి లో 75 వ గణతంత్ర దినోత్సవాలు జరుపుకున్నారు ఇందులో గ్రామ సర్పంచ్ పి. మహిపాల్ రెడ్డి ఉపసర్పంచ్ వి. హన్మంతు గ్రామ కార్యదర్శి. హరిశ్వర్ గౌడ్ మరియు ఫీల్డ్ అసిటెంట్ నర్సింలు వి. ఏ. పురేందర్ సంజీవులు గ్రామ పాఠశాల. ప్రధానపాధ్యాయులు యూసఫ్ గారు టీచర్, లక్ష్మి గారు పాఠశాల చైర్మన్ బి. గోపాల్ మరియూ గ్రామ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు యువకులు అందరు కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. – న్యూస్ రిపోర్టర్ పి. మధుకర్ రెడ్డి



# లాంగ్ టర్మ్ రుణాల రికవరీపై అధికారుల కొరడా..

- గ్రామాల్లో చాటింపు వేసి రైతుల ఇజ్జత్ తీస్తున్న బ్యాంకర్లు
- రుణమాఫీ చేస్తే మిగిలిన అప్పు చెల్లిస్తామంటున్న రైతులు
- వన్ టైం సెటిల్మెంట్ ప్రకటించాలని జిల్లా మంత్రి, ఎమ్మెల్యేలకు రైతుల వేడుకోలు
- బడా ఎగవేతదారులను వదిలి రైతులపై పడడం సరికాదంటున్న రైతులు

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి. శ్రీనివాస్ యాదవ్ జగత్ పల్లి జనవరి 27:**
రైతులు తీసుకున్న రుణాలను రికవరీ చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈనెల 18న అధికారులను ఆదేశించారు. జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డిసిసిబి) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పిఎసిఎస్)ల్లో ఉన్న మొండి బకాయిలు, వ్యవసాయ అనుబంధ రంగాలకు తీసుకున్న దీర్ఘకాలిక రుణాలను తీర్చని వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. అలాగే వారం రోజుల్లో రుణాలను తీర్చని రైతులపై రుణాలను రికవరీ చేయని అధికారుల పైన కూడా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ నేపథ్యంలోనే వనపర్తి జిల్లాలో దీర్ఘకాలిక రుణాలు తీసుకున్న రైతులు వెంటనే రుణాలు చెల్లించాలని లేదంటే గ్రామాల్లోకి వచ్చి




చాటింపు చేసి భూములు వేలం వేస్తామంటూ రైతులను అధికారులు భయపెడుతున్నారు. ఇటీవల పెద్దమందడి మండలం మద్దిగట్ల అల్వాల గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి చెందిన అధికారులు బ్యాంకర్లతో కలిసి చాటింపు వేసి భూములు వేలం వేస్తామని హెచ్చరించారు. ఈ పరిణామంతో రైతులు తీవ్ర కలత చెంది అధికారుల కాళ్ళ వేళ్ళ పడి సమయం కోరారు. మరికొందరు ఇజ్జత్ పోతుందని కొన్ని డబ్బులు చెల్లించి గడువు తీసుకున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నికల ముందు వన్ టైం సెటిల్మెంట్ ఇచ్చారని అదే సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రెండు లక్షల రుణమాఫీ చెల్లిస్తామని ప్రస్తుతం ఎవరూ రుణాలు చెల్లించవద్దని చెప్పడంతో వన్ టైం సెటిల్మెంట్ ఉపయోగించుకోలేకపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రైతు రుణమాఫీ కాకపోవడంతో పాటు రైతుల రుణాల రికవరీపై ఉక్కు పాదం మోపి రైతులను బాధించడం సరికాదన్నారు. జిల్లా మంత్రితోపాటు ఇన్చార్జి మంత్రి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలు స్పందించి వెంటనే వన్ టైం సెటిల్మెంట్ కు మరోసారి గడువు ఇవ్వాలని కోరారు. అలాగే రైతులకు వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేసి వన్ టైం సెటిల్మెంట్ ప్రకటించిన వెంటనే పంటల రుణాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని పదవులు పొంది రాజకీయ నిరుద్యోగిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావుకు కాంగ్రెస్ పార్టీ పిలిచి టికెట్ ఇచ్చి గెలిపించి మంత్రి పదవి ఇస్తే బడా ఎగ వేతదారులను వదిలి రైతులపై తన ప్రతాపం చూపించడం సరికాదని విమర్శించారు.

# రాజ్యాంగ స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వ పాలన

- మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి

**పాలేరు, ఫోకస్ న్యూస్, జనవరి 26:** ప్రభుత్వ పరిపాలన ఎలా ఉండాలో, ప్రజలకు పాలకులు ఏ విధమైన పరిపాలన చేయాలో తెలియజేసే శాసన వ్యవస్థ, కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థల సమన్వయం ఎలా ఉండాలో తెలిపేదే భారత రాజ్యాంగం అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు.మన రాజ్యాంగం ప్రపంచంలో కెల్లా అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా చెప్తారని.ఇది దేశ ప్రజలకు ఒక భగవద్గీత, ఖురాను, ఒక బైబిల్ లాంటిదని చెప్పవచ్చని ఆయన ఈ సందర్భంగా అన్నారు. దేశ సర్వసత్తాక ప్రజాస్వామ్యానికి భారత రాజ్యాంగం దిక్సూచిగా నిలుస్తోందని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు.75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం, కూసుమంచిలోని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఈ రోజు సుదినం అని అభివర్ణించారు. ఇదే స్ఫూర్తితో మంత్రి పొంగులేటి అన్ని వర్గాల సంక్షేమానికి విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. ఆరు గ్యారెంటీలు ఒక్కొక్కటిగా అమలవుతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అందరికీ సంక్షేమ ఫలాలు దక్కుతాయని భరోసా ఇచ్చారు. ప్రధాన సమస్యలన్నీ పరిష్కరించుకుందామని, మౌలిక సదుపాయాల కల్పన దిశగా అడుగులు పడుతున్నాయని తెలిపారు.

ఆటో అడ్డాల వద్ద.. గణతంత్ర దినోత్సవం.

ఐ ఎన్ టీ యూ సీ ఆధ్వర్యంలో ఐటీ హబ్ ఎదురుగా ఉన్న ఆటో స్టాండ్, పాత బస్టాండ్, టీటీడీ ఎదురుగా ఉన్న ఆటో స్టాండ్ల వద్ద, తారకరామ ఆటోనగర్ లో ఫోర్ వీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, జలగంనగర్, మేకల నారాయణ నగర్ తో పాటు పలుచోట్ల నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని దయాకర్ రెడ్డి పతాకావిష్కరణ చేశారు.

రక్తదానం శిబిరంలో..గణతంత్ర దినోత్సవం.

సందర్భంగా ఖమ్మంరూరల్ మండలం ఏదులాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని మోషే బేతెస్థ స్వస్థత



ప్రార్థన సేవా మందిరంలో ఫాస్టర్ మోషే సాల్మాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులను దయాకర్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, జిల్లా నాయకులు ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చావా శివరామకృష్ణ, కొంగర జ్యోతిర్మయి, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం ఎంపీపీలు వజ్జా రమ్య, బోడ మంగీలాల్, కాంగ్రెస్ పార్టీ తిరుమలాయపాలెం మండలాధ్యక్షుడు బెల్లం శ్రీను, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాల్ రావు, కొప్పుల అశోక్, నాయకులు మద్ది మల్లారెడ్డి, జొన్నలగడ్డ రవి, మియాభాయ్, ముస్తఫా, షేక్ ఇమామ్, అజ్మీరా అశోక్ నాయక్, చంద్రూ నాయక్, కానుగుల రాధాకృష్ణ, మొక్కా శేఖర్ గౌడ్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ డి. వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్ రుడావత్ రమాదేవి, చల్లా రామకృష్ణారెడ్డి, శ్రీకళారెడ్డి, పెంద్ర అంజయ్య, ఐ ఎన్ టీ యూ సీ నాయకులు విప్లవ్, నాగరాజు, ప్రసాద్ వీరితో పాటు పలువురు సర్పంచ్ లు , ఉప సర్పంచ్ లు , ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం వేళ ములుగులో విషాదం

- పరామర్శించిన మంత్రి సీతక్క
- మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా





**ములుగు (నేటి ఫోకస్ న్యూస్)జనవరి 26:**
జిల్లా కేంద్రంలో గణతంత్ర దినోత్సవం వేళ తీవ్ర విషాదం చోటుచేసుకుంది. శుక్రవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్సీ కాలనీలో కొందరు యువకులు కలిసి ఇనుప పోల్‌కు జాతీయ జెండా ఎగరవేయాలని భావించారు. అయితే జాతీయ జెండా అమర్చే క్రమంలో ప్రమాదవశాత్తు పైనున్న విద్యుత్ తీగలు తగిలి బోడ విజయ్(25) అంజిత్(35) చక్రి (25) విద్యుదాఘాతానికి గురి కాగా, స్థానికులు హుటాహుటిన ములుగు ఏరియా హాస్పిటల్‌కి తరలించారు. చికిత్స పొందుతూ ఇద్దరు మృతి చెందగా, మరో యువకునికి తీవ్ర గాయాలయ్యాయి.

**మంత్రి సీతక్క పరామర్శ**

విద్యుదాఘాతంతో మృతి చెందిన సమాచారం తెలియగానే రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క హుటాహుటిన ఆసుపత్రికి చేరుకున్నారు. మృతుల కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని మంత్రి సీతక్క ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

## హజ్రత్ నిరంజన్ షావలి దర్గాను దర్శించుకున్న జడ్పిటిసి

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భారత్ జనవరి 26**

అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామంలోని హాజరత్ నిరంజన్ షావలి దర్గాను ఈనెల 18 నా ప్రారంభమైన ఉర్సు జాతర సందర్భంగా ఈరోజు సిబిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ అమ్రాబాద్ మండల జడ్పిటిసి డాక్టర్ చెక్కుడు అనురాధ దర్శించుకుని దర్గా పైన నూతన దత్తి వస్త్రాలుమరియు పూలు ఉంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు డుమావత్ జానకిరామ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లచ్చు నాయక్, మైనార్టీ నాయకులు సాదిక్, ఎండి పాషా,ఎండి నిరంజన్, కౌన్సిలర్ శ్రీనివాసులు, కాజా, కొర్ర తండా మాజీ సర్పంచ్ హథిరాం, నాగ తదితరులు పాల్గొన్నారు



## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యం

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి. శ్రీనివాస యాదవ్ జగత్ పల్లి జనవరి 27:**
ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ధ్యేయమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మెగా రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి, జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి, అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, ఎస్. తిరుపతి రావు లు హాజరు కాగా జిల్లా కలెక్టర్ మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి వివిధ పాఠశాలల విద్యార్థుల నృత్య ప్రదర్శనను తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టే పలు సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు చేకూర్చడమే వివిధ శాఖల అధికారుల లక్ష్యమని చెప్పారు. దేశం కోసం అసువులు బాసిన స్వాతంత్ర సమరయోధులను స్మరించుకోవడం మనందరి ధ్యేయమన్నారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సారధ్యంలో ప్రజల ఆశయాలు ఆకాంక్షలకు అనుగుణంగా 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందన్నారు. తెలంగాణలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నెరవేర్చే కార్యాచరణను ప్రభుత్వం ప్రారంభించింది అని అందుకు అనుగుణంగా జిల్లాలో ప్రజా పాలన ద్వారా స్వీకరించిన దరఖాస్తులను ఆన్లైన్ చేశామన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా ఆర్టీసీ పల్లె వెలుగు ఎక్స్ప్రెస్ బస్సుల్లో మహిళలు ట్రాన్స్ జెండర్లు ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు చూపి ఉచితంగా ప్రయాణించే విధంగా అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ప్రజా పాలన ద్వారా 1,74,794 అభయ హస్తం దరఖాస్తులు వచ్చాయని మహాలక్ష్మి పథకం కింద మహిళలకు 2500 చెల్లించే పథకం కోసం 1,55345 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. 500 కే గ్యాస్ సిలిండర్ కొరకు 1,52,992 మంది దరఖాస్తు చేసుకోగా రైతు భరోసా పథకం కొరకు 1, 95,294 మంది దరఖాస్తులు చేశారని తెలిపారు. వ్యవసాయ కూలీలకు ఏడాదికి 12 వేల చొప్పున ఆర్థిక సాయం చేసేందుకు 89225 దరఖాస్తులు వచ్చాయని ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ పథకం కోసం 1,46,266 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలంగాణ అమరవీరులు ఉద్యమకారుల కోటా కింద 1944 మంది దరఖాస్తు చేసుకోగా గృహ జ్యోతి పథకం కోసం 1,36,289 మంది దరఖాస్తు చేసుకున్నారని చేయూత పథకం కింద దివ్యాంగులకు పెన్షన్ కోసం 6085 మంది ఇతర పింఛన్లు పొందడానికి 38,350 మంది రేషన్ కార్డుల కోసం 35490 దరఖాస్తులు చేసినట్లు ఆయన తెలిపారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ధరణి పోర్టల్ స్థానంలో కొత్త పోర్టల్ రానుందని చెప్పారు. అనంతరం వివిధ శాఖల్లో అత్యుత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేసి కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను తిలకించారు.

# మార్చి 29న డీజీ టిల్లు

సిద్ధు జొన్నలగడ్డ, అనుపమ పరమేశ్వరన్ జంటగా వస్తున్న 'టిల్లు స్క్వేర్' సినిమా కొత్త విడుదల తేదీని ఖరారు చేసింది. ఈ సినిమా ఇప్పటికి రెండు మూడు తేదీలను ప్రకటించి వాయిదా వేస్తూ వచ్చింది. ఇప్పుడు ఎట్టకేలకు ఒక కొత్త తేదీని అంటే మార్చి 29న విడుదలవుతోందని చిత్ర నిర్వాహకులు ప్రకటించారు. మళ్ళీ మార్పులు లేకుండా ఇదే తేదీని ఖరారు చేస్తారని అనుకుంటున్నారు. ఇంతకు ముందు సిద్ధు నటించిన 'డీజీ టిల్లు' కి ఈ సినిమా సీక్వెల్ గా వస్తోంది. అయితే మొదటి దానిలో నేహా శెట్టి కథానాయిక కాగా, ఈ 'టిల్లు స్క్వేర్' లో అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన ప్రచార వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి కూడా. ఈ మూవీలో అనుపమ పరమేశ్వరన్ 'కిల్లర్' లుక్స్ ఇప్పటికే బాగా పాపులర్ అయ్యాయి. మార్చి 29 అనగానే అప్పటికి వేసవి సెలవులు మొదలవుతాయి కాబట్టి ఈ సినిమాకి అది మంచి విడుదల తేదీగా చిత్ర నిర్వాహకులు భావించవచ్చు అని అంటున్నారు. కానీ ఆ సమయంలో పార్లమెంటుకి, ఆంధ్రాలో అసెంబ్లీ కి ఎన్నికలు జరిగే పరిస్థితి ఉంటే మాత్రం అప్పుడు ఈ సినిమా విడుదల తేదీలో మార్పులు ఏమైనా ఉండొచ్చేమో అని కూడా అంటున్నారు. ఈ సినిమాకి మల్లిక్ రామ్ దర్శకుడు, సూర్యదేవర నాగ వంశీ నిర్మాత. ఈ సినిమాకి ప్రముఖ గాయకుడు రామ్ మిరియాల సంగీతాన్ని అందించటమే కాకుండా అతను పాడిన పాటలు 'టిక్కెట్టే కొనకుండా', 'రాధిక' పాటలు బాగా వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఈ సినిమా గురించి గత సంవత్సరం నుండి వార్తల్లో వుంది, విడుదల తేదీలు, ప్రచార చిత్రాలతో, ఎట్టకేలకి ఇప్పుడు ఒక విడుదల తేదీ ఖరారు చేశారు.



# అక్కినేని తరవాత చిరంజీవికే ఆ గౌరవం



టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవిని దేశంలో రెండో అత్యున్నత పురస్కారం పద్మ విభూషణ్ వరించింది. ఈ పురస్కారం చిరంజీవి స్వయంకృషికి తగ్గ ప్రతిఫలంగా సినీ ప్రియులు, అభిమానులు కొనియాడుతున్నారు. అయితే ఇన్నేళ్ల తెలుగు సినీ చరిత్రలో పద్మ విభూషణ్ పురస్కారం ఇద్దరికి మాత్రమే దక్కింది. తొలుత 2011లో నట దిగ్గజం అక్కినేని నాగేశ్వరరావుకు దక్కింది. టాలీవుడ్‌లో తన పేరును శాశ్వతంగా లిఖించుకున్న మహోన్నత వ్యక్తి అక్కినేని నాగేశ్వరరావు. ఆయనకు దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు, పద్మ విభూషణ్, పద్మశ్రీ, కలైమామణి, రఘుపతి వెంకయ్య అవార్డు, ఏడు ఫిల్మ్‌ఫేర్ అవార్డులు, జాతీయ స్థాయిలో మధ్యప్రదేశ్ ప్రభుత్వం నుంచి కాళిదాసు లాంటి ఎన్నో పేరొందిన అవార్డులు అందుకున్నారు. తాజాగా ఆ ఘనత మెగాస్టార్ చిరంజీవికి మాత్రమే దక్కింది. తెలుగు సినీ రంగంలో అక్కినేని నాగేశ్వరరావు తర్వాత ఆ ఘనత దక్కించుకున్న నటుడిగా చిరంజీవి నిలిచారు. దక్షిణాదికి చెందిన కళారంగంలో తమిళనాట ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం(2021), ఇళయరాజా (2018), కె.జె.ఏసుదాసు(2017), రజనీకాంత (2016) వంటి ఉద్దండులకు పద్మ విభూషణ్ వరించింది. తెలుగు ఇండస్ట్రీలో మాత్రం ఈ పురస్కార ఘనత అక్కినేని నాగేశ్వరరావు, ఆ తర్వాత చిరంజీవికే దక్కింది.



# క్యూరియాసిటీ పెంచుతున్న సూర్య కంగువ

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య టైటిల్ రోల్‌లో నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా కంగువ. శివ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ సూర్య 42 ప్రాజెక్ట్‌గా వస్తోంది. మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన కంగువ గ్లింప్స్ వీడియో, పోస్టర్లు నెట్టింట క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. మేకర్స్ ఇటీవలే పొంగళ్ శుభాకాంక్షలు తెలియజేస్తూ షేర్ చేసిన కొత్త లుక్‌లో సూర్య చేతికి టాటూస్ కనిపిస్తున్నాయి. సూర్య మరోవైపు సెకండ్ లుక్‌లో ఓ వైపు వారియర్‌గా కత్తి పట్టుకుని కనిపిస్తుండగా.. ఇంకోవైపు స్టైలిష్ లుక్‌లో మ్యాజిక్ చేస్తున్నట్టుగా మెస్మరైజ్ చేస్తున్నాడు. కంగువలో దిశాపటానీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. బాబీడియోల్ కీలక పాత్రలో నటిస్తున్నాడని తెలిసిందే. తాజాగా అదిరిపోయే అప్‌డేట్ అందించారు. కంగువలో కీ రోల్ జటలతిసజీనిను పరిచయం చేయబోతున్నట్టు ప్రకటించారు. ఈ మూవీ 3డీ ఫార్మాట్‌లో సందడి చేయనుంది. సూర్య కెరీర్‌లో బ్లాక్ బస్టర్ ఆల్బమ్స్ అందించిన రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ కంగువ చిత్రానికి బ్యాక్ గ్రౌండ్ స్కోర్, మ్యూజిక్ అందిస్తున్నాడు. కంగువ గతానికి, ప్రస్తుతకాలానికి మధ్య ఉండే కనెక్షన్‌తో సాగే స్టోరీలైన్ ఆధారంగా కంగువ తెరకెక్కుతున్నట్టు ఇన్‌సైడ్ టాక్. ఈ ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుండగా.. రిలీజ్ డేట్‌పై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. సూర్య మరోవైపు సుధా కొంగర డైరెక్షన్‌లో సూర్య 43లో కూడా నటిస్తున్నాడని తెలిసిందే..

## చరణ్ బర్త్‌డే కానుకగా

# మార్చి27న ఆర్‌సి 16 పోస్టర్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం 'గేమ్ ఛేంజర్' షూటింగ్ తో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. చాలాకాలంగా చిత్రీకరణ జరుపుకుంటూ వస్తున్న ఈ సినిమా నుంచి ఇప్పటివరకు ఎలాంటి అప్డేట్ లేకపోవడంతో ఫ్యాన్స్ నిరాశ చెందుతూ వస్తున్నారు. సినిమా నుంచి ఇప్పటివరకు టైటిల్ అనౌన్స్మెంట్ తప్పితే మరో అప్డేట్ లేదు. ఇప్పుడు ఈ ప్రాజెక్టు కంటే చరణ్ తర్వాత చేయబోయే 'ఆర్‌సి16' ప్రాజెక్ట్ పైనే దృష్టి సారిస్తున్నారు. ఇలాంటి తరుణంలో ఈ ప్రాజెక్టుకు సంబంధించి అదిరిపోయే అప్డేట్ ఇచ్చేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు. ఈ చిత్రానికి సంబంధించి ఫస్ట్ లుక్ రిలీజ్ చేసేందుకు ఓ స్పెషల్ డేట్ ని ఫిక్స్ చేశారట మూవీ టీం. ఆ స్పెషల్ డేట్ మరేదో కాదు.. రామ్ చరణ్ బర్త్ డే రోజు ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేయడానికి మేకర్స్ ఎ÷-లాన్ చేసినట్లు తెలుస్తోంది. మార్చి 27న రామ్ చరణ్ బర్త్ డే కావడంతో ఆ రోజు ఫ్యాన్స్ కి ఫస్ట్ లుక్ పోస్టర్ ని రిలీజ్ చేయబోతున్నారట. ఇక ఈ న్యూస్ తో ఫాన్స్ ఫుల్ ఖుషి అవుతున్నారు. గత ఏడాది రామ్ చరణ్ బర్త్ డే సందర్భంగా 'ఆర్‌సి16' ప్రాజెక్ట్ ని ఓ పోస్టర్ ద్వారా అనౌన్స్ చేశారు. ఇక ఈ ఏడాది అదే చరణ్ బర్త్ డే రోజు ఫస్ట్ లుక్ పోస్టర్ ని విడుదల చేస్తుండటం విశేషం. మార్చి రెండో వారం నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించబోతున్నారు. రూరల్ బ్యాక్ డ్రాప్ లో విలేజ్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కనున్న ఈ సినిమాలో రామ్ చరణ్ మునిపెన్నోడు కనిపించని డిఫరెంట్ రోల్ చేస్తున్నారు. ఈ సినిమాలో రామ్ చరణ్ పాత్రపై బుచ్చిబాబు ప్రత్యేక శ్రద్ధ వహించినట్లు చెబుతున్నారు. రంగస్థలం సినిమాలోని చిట్టిబాబు పాత్రను మించేలా చరణ్ రోల్ ని డిజైన్ చేసినట్లు టాక్ వినిపిస్తోంది. ఈ సినిమాలో రామ్ చరణ్ సరసన సాయి పల్లవి నటిస్తున్నట్లు ఇప్పటికే వార్తలు వినిపించాయి. అయితే దీనిపై ఇంకా క్లారిటీ రావాల్సి ఉంది. ఇక ఈ సినిమాలో తమిళ విలక్షణ నటుడు విజయ సేతుపతి తో పాటు కన్నడ స్టార్ శివ రాజ్ కుమార్ సైతం ఓ ప్రత్యేక పాత్రలో కనిపించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. మైత్రి మూవీ మేకర్స్ సమర్పణలో వృద్ధి సినిమా, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై సంయుక్తంగా రూపొందుతున్న ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందించనున్నారు.




# గుంటూరు కారం నుంచి అమ్మ పాట విడుదల

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వచ్చిన తాజా చిత్రం 'గుంటూరు కారం' సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. మొదటిరోజే ఈ సినిమాకు కొంచెం మిక్స్‌డ్ టాక్ రావడంలో కలెక్షన్ల మీద ప్రభావం పడుతుందని ట్రేడ్ వర్గాలు భావించాయి. కానీ ఆ అంచనాలను తలకిందులు చేస్తూ ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద దూసుకుని పోతుంది. అయితే ఈ సినిమాలోని సాంగ్స్ ఎంత పెద్ద హిట్ అయ్యాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇప్పటికే ఈ సినిమా నుంచి ధమ్ మసాలా, కుర్చీ మడత పెట్టి, ఓహ్ మై బేబీ, సాంగ్ లు విడుదల చేయగా.. చార్ట్ బస్టర్‌లుగా నిలిచాయి. ఇదిలావుంటే.. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ 'అమ్మ' అనే ఎమోషనల్ సాంగ్‌ను విడుదల చేశారు. పసి వాడయై వేచి చూస్తుందా బదులే రాని గతం. పగ వాడయై నింద మోస్తుందా ఎదుటే ఉన్న నిజం అంటూ సాగిన ఈ పాట హృదయాలను హత్తుకునేలా ఉంది. ఇక ఈ పాటకు 'సరస్వతీ పుత్ర' రామజోగయ్య శాస్త్రి సాహిత్యం అందించగా.. విశాల్ మిశ్రా పాడాడు. థమన్ సంగీతం అందించాడు.